విషయము నంబరు:33

రి.క.నం.1751/86, హెచ్-1,

విషయము:- మధురవాడ లో గల సర్వే నం.175/1లో మెసర్సు వైజాగ్ ఫుట్‌వేర్ లెథర్ ఇండస్ట్రీస్ వారి ప్లాను ఆమోదము - డవలప్‌మెంటు మూల్యము చెల్లించుట - గురించి.

------

నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నం.237, తేది 1-5-87 దిలో మెసర్సు వైజాగ్ ఫుట్‌వేర్ లెథర్ ఇండస్ట్రీస్ వారు, సర్వే నం.175/1 మధురవాడలో లెదర్ ఇండస్ట్రీస్ కట్టుకొనుటకు దాఖలు చేసిన ప్లాను ను ఆమోదము తెలిపి యుండిరి.

పై ఇండస్ట్రీస్ వారికి, నగరాభివృద్ధి సంస్థ లేఖ తే 12-5-87దిలో వారు ప్రతిపాదించిన ప్లానును సూత్రప్రాయముగా డవలప్‌మెంటు చార్జీలు, డవలప్‌మెంటు కాస్టు చెల్లించు షరతుపై అంగీకరించిరి; అని తెలియజేయడ మైనది.

నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నం.235, తే 1-5-87దిలో డవలప్‌మెంటు మూల్యము చ.గ. రూ.20 /- నుండి రూ. 10/-లకు తగ్గించి యున్నారు. తగ్గించిన రేటును అమలు పరచ లేదు, ఎందుచేతననగా హెచ్.ఎమ్.ఏ.మరియు యు.డి.డిపార్టు మెంటు ప్రభుత్వకార్యదర్శి, అది అమలు పరుచుటకు అభ్యంతరము తెలిపి యున్నారు

పై ఇండస్ట్రీస్ షెడ్యూల్డు కులమునకు చెందిన, ఎక్సు సర్వీస్‌మెన్, స్వయం ఉపాధి పథకము క్రింద తీసుకొని వచ్చినారు. ఈ యూనిట్‌నకు ఆర్థిక సహాయము ఎస్.సి.కార్పొరేషను వారు చేసి యున్నారు. ఈ ఇండస్ట్రీ, షెడ్యూల్డు తెగకు చెందిన పాదరక్షలు తయారు చేయు నిరుద్యోగులకు ఉపాధికలిగించును. పై తెలిపిన కారణముల దృష్ట్యా ఈ ఇండస్ట్రీవారు చెల్లించవలసిన డవలప్‌మెంటు మూల్యం, రద్దు చేయుట న్యాయమని ఋజువు గా తెలియు చున్నది.

అందువలన పై సంస్థ చెల్లించవలసిన డవలప్‌మెంటు మూల్యమును రద్దుగా ఎంచుటకు సరియైనదిగా వున్నది.

పై విషయమును నగరాభివృద్ధి సంస్థ యొక్క ఆమోదమునకై ఉంచడ మైనది.

33.

33 ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ కేష్టు సహకార సంస్థ ప్రతిపాదించిన మెసర్సు వైజాగ్ ఫుట్‌వేరు లెదర్ ఇండస్ట్రీ వారు చెల్లించవలసిన డెవలప్‌మెంటు సుంకమును మినహాయింపు చేయుటకు తీర్మానించడమైనది.

అధ్యక్షులు